nido HOME FINANCE

## అత్యంత ముఖ్యమైన నియమ నిబంధనలు

**నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (మునుపు Edelweiss హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పరిచయం) (నిడో)**

| ప్రధాన నియమ నిబంధనలు | లోన్ వీరి మధ్య అంగీకరించబడింది: |
|---|---|
| దరఖాస్తుదారు | |
| సహ- దరఖాస్తుదారు | |
| సహ- దరఖాస్తుదారు | |
| (ఇకమీదట పేరుగా మరియు/లేదా సమిష్టిగా “రుణగ్రహీత/లు”గా సూచింపబడతారు) | |
| మరియు | |
| **నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (మునుపు Edelweiss హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పరిచయం) నిడో** | |

**దయచేసి పై లోన్ అకౌంట్‌కి సంబంధించిన ముఖ్యమైన నియమ నిబంధనలను క్లుప్తంగా క్రింద కనుగొనండి:**

**I. లోన్ వివరాలు:-**

| | |
|---|---|
| **లోన్ మొత్తం** | |
| లోన్ ప్రోడక్ట్ | |
| లోన్ పొందే ఉద్దేశ్యం (పథకం) | నిర్మాణం / కొనుగోలు / పొడిగింపు / పునరుద్ధరణ / మెరుగుదల / మార్ట్‌గేజ్ / ప్లాట్ / కాంపోజిట్ / కమర్షియల్ /(దయచేసి ఇతరములను పేర్కొనండి |
| **రకం (ఫిక్స్‌డ్ లేదా ఫ్లోటింగ్ లేదా డ్యూయల్/** | ____________________p. a [ఫిక్స్‌డ్ / వేరియబుల్/డ్యూయల్ – వార్షికంగా/ నెలవారీగా] |
| **వసూలు చేయు వడ్డీ** | ఫ్లోటింగ్ లోన్లకు ______%p. a ( % రిఫరెన్స్ రేటు -_% మార్జిన్); మరియు/లేదా ఫిక్స్‌డ్ రేటు లోన్లకు %) |
| **గడువు** | ____________సంవత్సరాలు |
| **వాయిదా రకం** | నెలవారీ |
| **మారటోరియం లేదా సబ్సిడీ** | |

| | |
|---|---|
| **వడ్డీ సవరించు తేదీ** | |
| **వడ్డీ రేటులో మార్పులు తెలియజేయు కమ్యూనికేషన్ మోడ్‌లు (సంబంధిత మోడ్‌ను టిక్ చేయండి)** | వడ్డీ రేటులో ఏదైనా మార్పు ఉంటే రుణగ్రహీతకు నిడోతో అందుబాటులో ఉన్న సంప్రదింపు వివరాల ద్వారా SMS/ ఇమెయిల్/ కొరియర్ లేదా ప్రస్తుతానికి ఉనికిలో ఉన్న ఏదైనా ఇతర ఎలక్ట్రానిక్ మోడ్ ద్వారా తెలియజేయబడుతుంది. |

**II. ఫీజు మరియు ఇతర ఛార్జీలు:**

| | | |
|---|---|---|
| **దరఖాస్తుపై** | ప్రొసెసింగ్ ఫీజు:<br>CERSAI ఫీజు<br>: | |
| **లోన్ మంజూరు చేయకపోయినా/కేటాయించకపోయినా రుసుము తిరిగి చెల్లించబడుతుంది** | లోన్ పొందడానికై కస్టమర్ చెల్లించిన ప్రొసెసింగ్ రుసుము తిరిగి చెల్లించబడదు | |
| **రుణగ్రహీత అమలు చేసిన పత్రాల యొక్క ఏవైనా నిబంధనలు మరియు షరతులకు కట్టుబడి ఉండకపోవడం, అటువంటి నిబంధనలు పాటించని తేదీ నుండి రుణదాత + వర్తించే పన్నులు సంతృప్తి చెందేంత వరకు** | ఆలస్యమైన గడువు | లోన్ మొత్తంపై ప్రస్తుత వడ్డీ ఛార్జీ కంటే అదనపు వడ్డీ రేటు |
| | 90 రోజులు | 1% |
| | 90 రోజులకు మించి | 2% |

వర్తించే ఇతర రుసుము మరియు ఇతర ఛార్జీల వివరాలు MITC డాక్యుమెంట్‌లకు అనుబంధంగా జతచేయబడిన ఫీజులు & ఛార్జీలలో పేర్కొనబడ్డాయి మరియు మా వెబ్‌సైట్ www.nidohomefin.com లో కూడా అప్‌డేట్ చేయబడ్డాయి

కాలానుగుణంగా సవరించబడే వర్తించే చట్టాల క్రింద పన్నులు, సుంకాలు, లెవీలు మరియు సెస్ మొదలైనవి పైన పేర్కొన్న ఫీజులు మరియు/లేదా ఛార్జీల కంటే ఎక్కువగా వసూలు చేయబడతాయి. ఛార్జీలు ప్రస్తుతానికి సంబంధించినవిగా ఉంటాయి మరియు కాలానుగుణంగా మారవచ్చు. తన వెబ్‌సైట్‌లో సవరించిన వెర్షన్‌ను కంపెనీ ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తుంది.

ఫీజులు, ఛార్జీలు, వ్యయాలు మరియు క్లెయిమ్‌లపై వివరణాత్మక నియమ నిబంధనలు లోన్ అగ్రిమెంట్‌లో పేర్కొనబడ్డాయి.

**III. లోన్‌కి సెక్యూరిటీ**

| | |
|---|---|
| **ఆస్తి చిరునామా** | |

| హామీదారు పేరు | |
|---|---|
| ఇతర సెక్యూరిటీ | |

లోన్ సెక్యూరిటీ అనేది సాధారణంగా ఫైనాన్స్ చేయబడే ఆస్తిపై సెక్యూరిటీ వడ్డీ మరియు/లేదా నిడో ద్వారా తప్పనిసరి చేయబడిన అదనపు ఆస్తి/హామీదార్ల లాగానే ఏదైనా ఇతర అదనపు సెక్యూరిటీ. రుణగ్రహీతలు/లు మంజూరైన లోన్ యొక్క సెక్యూరిటీ వివరాలను తెలుసుకోవడానికి లోన్ అగ్రిమెంట్ మరియు మంజూరు లేఖను పరిశీలించమని సూచించబడింది.

**IV. ఆస్తి / రుణగ్రహీతల బీమా**

రుణగ్రహీత నిడో ద్వారా భీమా కంపెనీకి అవసరమైన విలువకి అగ్నిమాపక మరియు ఇతర సాంప్రదాయక నష్టాలు మరియు ప్రమాదాలకు వ్యతిరేకంగా ఆస్తిని బీమా చేసి ఉంచాలి. బీమా పాలసీ కింద నిడో ఏకైక లబ్ధిదారుగా ఉంటుంది.

**ఆస్తి బీమా** : ______________________________

**రుణగ్రహీత బీమా:** ______________________________

**V. లోన్ పంపిణీకి షరతులు**

నిడో యొక్క నెరవేరుపు మరియు స్వంత అభీష్టానుసారానికి లోబడి గృహ రుణం మంజూరు లేఖ మరియు లోన్ అగ్రిమెంట్‌లో పేర్కొన్న షరతులను పాటించని పక్షంలో నిడో రుణం లేదా దాని ఏదైనా వాయిదాను రుణగ్రహీతకు పంపిణీ చేయదు. వాటిలో కొన్ని క్రింద ఇవ్వబడ్డాయి:

a. రుణగ్రహీత తప్పనిసరిగా నిడో యొక్క క్రెడిట్ యోగ్యతకు కావాల్సిన అంశాలను నెరవేర్చాలి.
b. మంజూరు లేఖ/లోన్ అగ్రిమెంట్‌లో పేర్కొన్న సంబంధిత పత్రాలన్నీ సమర్పించడం.
c. లోన్ అగ్రిమెంట్ మరియు అటువంటి ఇతర అనుబంధ పత్రాల అమలు.
d. వాయిదాల చెల్లింపు కోసం పోస్ట్ డేటెడ్ చెక్‌లు/ECS మొదలైన వాటిని సమర్పించడం.
e. నిడో కి అనుకూలంగా సెక్యూరిటీని సృష్టించడం.
f. రుణగ్రహీత తప్పనిసరిగా ఆస్తికి (సెక్యూరిటీ) సంపూర్ణమైన, స్పష్టమైన మరియు విక్రయించదగిన హక్కును కలిగి ఉన్నారని మరియు పేర్కొన్న ఆస్తి పూర్తిగా చిక్కులు లేనిదని మరియు పూచీలన్నింటి నుండి విముక్తి పొందిందని నిర్ధారించుకోవాలి.
g. అతని ఉద్యోగం/సంప్రదింపు వివరాలలో ఏదైనా మార్పు గురించి నిడోకి వెల్లడించడం.
h. పంపిణీని వాడుకోవడమనేది ఆస్తిని స్వాధీనం చేసుకోవడం/నిర్మించడం లేదా పేర్కొన్న తుది ఉపయోగానికి అనుగుణంగా ఉండాలి. నిర్మాణ సందర్భాలలో, పంపిణీని నిర్మాణ దశకు అనుసంధానించాలి.
i. పూర్తి మంజూరు మొత్తాన్ని పంపిణీ చేయనంత వరకు ముందస్తు-EMI వడ్డీ వసూలు చేయబడుతుంది
j. లోన్‌పై ఎట్టి డిఫాల్ట్ జరగకూడదు. డిఫాల్ట్‌ల సంభవం రుణ ఒప్పందంలో పేర్కొనబడింది.
k. నిడో అభిప్రాయం ప్రకారం రుణగ్రహీత లోన్ అగ్రిమెంట్ మరియు లోన్‌ని పొందడానికి రుణగ్రహీత అమలు చేసిన ఇతర ప్రామాణిక పత్రాల ప్రకారం బాధ్యతలను నెరవేర్చడం అసాధ్యమయ్యే పరిస్థితులేవీ ఏర్పడకూడదు.

1. మార్ట్‌గేజ్ కొరకు NOC/అనుమతి/అప్రూవల్స్ మొదలైనవి మరియు సెక్యూరిటీని సృష్టించడం

**VI. లోన్ మరియు వడ్డీ రీపేమెంట్**

వడ్డీ రేటు, ప్రీ ఈక్వేటెడ్ మంత్లీ ఇన్‌స్టాల్‌మెంట్ ఇంటరెస్ట్ (PEMII)/ఈక్వేటెడ్ మంత్లీ ఇన్‌స్టాల్‌మెంట్ (EMI) మరియు ఇన్‌స్టాల్‌మెంట్ సంఖ్య, లోన్ కాలవ్యవధి వంటి సమాచారం రుణగ్రహీతకు అందించిన మంజూరు లేఖలో పేర్కొనబడింది. సర్దుబాటు చేయగల వడ్డీ రేటు/PEMII/EMIలో ఏదైనా మార్పు ఉంటే, నిడోతో అందుబాటులో ఉన్న సంప్రదింపు వివరాలలో నిడో యొక్క ఫెయిర్ ప్రాక్టీస్ కోడ్ ప్రకారం రుణగ్రహీతకు తెలియజేయబడుతుంది. లోన్ అగ్రిమెంట్‌లో పేర్కొన్న విధంగా గడువు తేదీలో నిర్ణీత EMI/PEMIIలో లోన్‌ని తిరిగి చెల్లించాలి.

నిడోకి అనుకూలంగా ECS/పోస్ట్-డేటెడ్ చెక్‌ల ద్వారా EMI/PEMII తిరిగి చెల్లించడం తప్పనిసరి.

**రుణగ్రహీత వీటిని తప్పనిసరిగా నిర్ధారించుకోవలసి ఉంటుంది:**

- డెబిట్ చేయడానికి రుణగ్రహీత యొక్క నియమిత బ్యాంకు ఖాతాలో తగినంత ఫండ్ అందుబాటులో ఉంది.
- EMI రీపేమెంట్ కోసం ఇచ్చిన చెక్కులు/ఇన్‌స్ట్రుమెంట్స్‌పై చెల్లింపును రద్దు చేయకూడదు/పుట్ స్టాప్ చేయకూడదు. అలాగే, రీపేమెంట్ ఇన్‌స్ట్రుమెంట్ డ్రా చేయబడిన ఖాతాను మూసివేయకూడదు లేదా మార్చకూడదు (నిడోతో అంగీకరించినట్లుగా రీపేమెంట్ కోసం అతను/ఆమె ప్రత్యామ్నాయ ఏర్పాటు చేస్తే తప్ప).
- సంబంధిత గడువు తేదీకి లేదా అంతకు ముందుగా వాయిదాను చెల్లించాలి. లేని పక్షంలో, బకాయి ఉన్న లోన్ మొత్తం మరియు వడ్డీ మొత్తం తక్షణమే బకాయిగా మారి, చెల్లించవలసి ఉంటుంది. ఛార్జీల స్టేట్‌మెంట్‌లో పేర్కొన్న విధంగా రుణగ్రహీత కూడా రుసుము చెల్లించవలసి ఉంటుంది.
- లోన్‌ని తిరిగి చెల్లించడానికి సంబంధించిన వివరణాత్మక నియమ నిబంధనలు లోన్ అగ్రిమెంట్‌లో పేర్కొనబడ్డాయి.

**VII. బకాయిల రికవరీకి అనుసరించాల్సిన సంక్షిప్త విధానం**

డిఫాల్ట్ అయిన సందర్భంలో (అనగా రుణగ్రహీత యొక్క లోన్ ఖాతాలో బకాయి ఉన్న మొత్తం గడువు తేదీలోపు చెల్లించకపోయినా లేదా అగ్రిమెంట్‌లోని ఏదైనా నిబంధనను ఉల్లంఘించిన సందర్భంలో), రుణగ్రహీత తన లోన్ ఖాతాలో ఏదైనా బకాయిలను చెల్లించడానికి, పోస్ట్, ఫ్యాక్స్, టెలిఫోన్, ఇ-మెయిల్, SMS ద్వారా మరియు/లేదా గుర్తు చేయడానికి, ఫాలో-అప్ చేయడానికి మరియు బకాయిలు వసూలు చేయడానికి కలెక్షన్ ప్రయోజనాలకై నియమించబడిన థర్డ్ పార్టీల ద్వారా రుణగ్రహీతకు ఎప్పటికప్పుడు రిమైండర్ పంపబడుతుంది. కలెక్షన్ పద్ధతిలో క్రింది అంశాలు ఉంటాయి:

**a. టెలీ- కాలింగ్ మరియు పికప్ :**

రుణగ్రహీతను ఫోన్‌లో సంప్రదించి, గడువు తేదీ తప్పిన తేదీ గురించి వారికి అవగాహన కల్పించి, బకాయిలను వీలైనంత త్వరగా చెల్లించమని అభ్యర్థించడం జరుగుతుంది.

**b.** **ఫీల్డ్ కలెక్షన్**: దీనిలో రుణగ్రహీతను కలిసి, చెల్లించాల్సిన మొత్తం చెల్లింపును సేకరిస్తారు. ఈ పనిని నిడో ఉద్యోగులు లేదా అధీకృత ప్రతినిధులు నిర్వహిస్తారు. చెల్లింపు అనేది నగదు రూపంలో లేదా చెక్కు/DD రూపంలో సేకరించి, రుణగ్రహీతకు రసీదు జారీ చేస్తారు.

C. నిడో విధానం ప్రకారం మరియు వర్తించే చట్టాల నిబంధనల ప్రకారం ప్రతి అపరాధ ఖాతా యొక్క పరిస్థితుల ఆధారంగా **చట్టపరమైన చర్య** తీసుకోబడుతుంది.

అందువల్ల, నిడో వివిధ రకాల అపరాధ ఖాతాలకు సరైన మరియు సమర్థవంతమైన కవరేజీని నిర్ధారించడానికి ఫీల్డ్ విజిట్, వ్రాతపూర్వక కమ్యూనికేషన్ మరియు చట్టపరమైన చర్యలను సముచితంగా మేళవిస్తుంది.

**VIII.**. వార్షిక ఔట్‌స్టాండింగ్ బ్యాలెన్స్ స్టేట్‌మెంట్ జారీ చేయబడు తేదీ: కస్టమర్ అభ్యర్థనపై.

## IX. కస్టమర్ సేవలు

**A)** **సందర్శన వేళలు** – బ్రాంచిలు: 10AM – 5 PM, సోమ-శుక్రవారం(పబ్లిక్ సెలవులు మినహాయించి)

**B) పత్రాల అభ్యర్థనతో సహా ఏదైనా సేవా సంబంధిత సమస్యకై, రుణగ్రహీత వీటి ద్వారా నిడోని సంప్రదించవచ్చు:**

(i) assistance@nidohomefin.com కి ఇమెయిల్ చేయడం

(ii) సోమవారం నుండి శుక్రవారం వరకు 10 A.M TO 5 P.M. వరకు 1-800-1026371 (టోల్-ఫ్రీ)లో మమ్మల్ని సంప్రదించండి.

(iii) ఆన్‌లైన్‌లో www.nidohomefin.com కి లాగిన్ అవడం ద్వారా

**C) క్రింది పత్రాలను అందించడానికి కాలపరిమితులు:**

(i) లోన్ ఖాతా స్టేట్‌మెంట్ – 2 పనిదినాలు

(ii) టైటిల్ డాక్యుమెంట్ యొక్క ఫోటోకాపీ – 12 పనిదినాలు

(iii) లోన్ క్లోజర్/బదిలీపై అసలు పత్రాల వాపసు -15 పనిదినాలు

## IX. ఫిర్యాదుల పరిష్కారం

ఏదైనా ఫిర్యాదు/ఇబ్బందుల సందర్భంలో, రుణగ్రహీత క్రింది మార్గాలలో దేని ద్వారానైనా మా కార్పొరేట్ కార్యాలయాన్ని సంప్రదించవచ్చు:

Mrs. శివాలి షిండే

(iv) ఇమెయిల్: assistance@nidohomefin.com

విషయాన్ని పరిశీలించిన తర్వాత, అటువంటి ఫిర్యాదు/ఇబ్బందులను స్వీకరించిననాటి నుండి ఆరు (6) వారాల వ్యవధిలోగా రుణగ్రహీతకు మా ప్రతిస్పందనను అందించడం నిడో యొక్క లక్ష్యం.

కస్టమర్ కంపెనీ నుండి ప్రతిస్పందనను అందుకోకపోయినా లేదా అందుకున్న ప్రతిస్పందనతో అసంతృప్తి చెందినా, ఫిర్యాదుదారు http://grids.nhbonline.org.in లింక్‌లో ఆన్‌లైన్ మోడ్‌లో తన ఫిర్యాదును చేయడం ద్వారా నేషనల్ హౌసింగ్ బ్యాంక్ యొక్క కంప్లైంట్ రెడ్రెసల్ సెల్‌ను సంప్రదించవచ్చు లేదా ఆఫ్‌లైన్ మోడ్‌లో పోస్ట్ ద్వారా అందుబాటులో ఉన్న సూచిత ఫార్మాట్‌లో https://grids.nhbonline.org.in/(S(gbasi5bgsifwr4wmckts4z4x))/Complainant/Default.aspx, లింక్‌లో క్రింది చిరునామాను సంప్రదించవచ్చు:

కంప్లైంట్ రెడ్రెసల్ సెల్, నియంత్రణ మరియు పర్యవేక్షణ విభాగం, నేషనల్ హౌసింగ్ బ్యాంక్, 4వ అంతస్తు, కోర్-5A, ఇండియా హాబిటాట్ సెంటర్, లోధి రోడ్, న్యూఢిల్లీ – 110 003

లోన్ యొక్క వివరణాత్మక నియమ నిబంధనలకై, పార్టీలు లోన్ అగ్రిమెంట్ మరియు వారు అమలు చేసిన/అమలు చేయాల్సిన ఇతర సెక్యూరిటీ పత్రాలను పరిశీలించి, వాటిపై ఆధారపడాలని ఇందుమూలంగా అంగీకరించబడింది.

రుణగ్రహీతలమైన నేను/మేము పైన పేర్కొన్న నియమ నిబంధనలను కంపెనీకి చెందిన Mr./Ms.____________________________________________ ద్వారా నేను/మేము /నాకు/మాకు నా/మా వాడుక భాషలో చదివినట్లు ధృవీకరించి, ప్రకటిస్తున్నాము. నేను/మేము పైన పేర్కొన్న విధంగా నియమ నిబంధనలను అర్థం చేసుకున్నాము మరియు అంగీకరిస్తున్నాము, ధృవీకరిస్తున్నాము మరియు దానికి కట్టుబడి ఉంటామని తెలియజేస్తున్నాము. నేను/మేము అత్యంత ముఖ్యమైన నియమ నిబంధనల కాపీ రసీదుని కూడా ఇందుమూలంగా అంగీకరిస్తున్నాము.

| | |
|---|---|
| **రుణగ్రహీత(లు) పేరు**<br><br><br>**సంతకం(లు)** | **నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (మునుపు Edelweiss హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పరిచయం)**<br><br><br>**అధీకృత సంతకందారు** |